సాక్షి అనకాపల్లి

గురువారం ● 2 ● మే ● 2024



అక్కచెల్లెమ్మల ఆనందం



జగన్ బాబు చల్లగా ఉండాలి



పాయకరావుపేట సభకు హాజరైన అశేష జనవాహిని.. అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

వన్స్ మోర్.. సీఎం సార్

- పాయకరావుపేటలో ఉప్పొంగిన అభిమాన సంద్రం
- సూర్యమహల్ జంక్షన్‌లో సీఎం వైఎస్ జగన్ సభకు పోటెత్తిన జనం
- మండుటెండలోనూ వెల్లువెత్తిన అభిమానం
- 59 నెలల్లో చేసిన మేలును వివరించిన ముఖ్యమంత్రి
- చంద్రబాబు మోసాలపై నిప్పులు
- చంద్రబాబు చేస్తున్న కుట్రలు, బూటకపు వాగ్దానాలపై చెణుకులు
- వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించడానికి మేమంతా సిద్ధం అంటూ ప్రజల హర్షధ్వానాలు

ఐదేళ్ల కిందట ఓ అప్పుడు ఇంటి తలుపుతట్టాడు...ఎన్నో వెలకట్టలేని పథకాల కానుకలు, అభివృద్ధి బహుమతులు అందజేశాడు... యోగక్షేమాలు చూశాడు... రోగముంటే చేతి చమురు వదలకుండానే బాగుచేయించాడు.. ఉండేందుకు గూడు ఇచ్చాడు...పిల్లలకు కార్పొరేట్ స్థాయి చదువులు చెప్పించాడు.. అక్కచెల్లెమ్మలకు అడిగిన, అడగని కానుకలిచ్చాడు... అవ్వాతాతలకు మనుమడిగా మారాడు... **పిల్లలకు మేనమామగా మేలు చేశాడు... ఆయన శాశ్వతంగా ఇక్కడే ఉంటే ఎంత బాగుండు... మా కష్టాలు, బాధలు మటుమాయమవు**తాయి... ఈ ఆలోచనలు వారిని ఉక్కిరిబిక్కిరి చేశాయి.. ఎలాగైనా ఆయనే మళ్లీ రావాలని అందరూ కోరుకున్నారు...ఆ కోరిక గుండెలను దాటి గొంతుల్లోంచి ప్రతిధ్వనించింది... మా నమ్మకం నువ్వే జగన్ అంటూ నినదించింది. తమను పలకరించేందుకు **మండుటెండలో వచ్చిన మనసున్న నేతను చూసి పేట పులకించిపోయింది.. అభివృద్ధి సారథి రాకతో ఆనందపరవశంలో** ఓలలాడింది... నవరత్నాల ప్రదాతకు నమోవాకాలు పలికింది... నిప్పులు చెరిగిన సూర్యుడిని సైతం లెక్కచేయక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సభకు భారీగా తరలివచ్చారు స్టార్ క్యాంపెయినర్లు. దీంతో పాయకరావుపేట జనసంద్రంగా మారింది.

సాక్షి, అనకాపల్లి:

పాయకరావుపేటను జన సునామీ ముంచెత్తింది. బుధవారం జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు ప్రజలు పోటెత్తారు. సూర్యమహల్ జంక్షన్‌లో అభిమాన జనతరంగం ఉప్పొంగింది. మిట్ట మధ్యాహ్నం.. భగభగమంటూ నిప్పులు చెరుగుతున్న సూర్యుడు... 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత.. అయినా లెక్క చేయకుండా తమ అభిమాన నేతను చూసేందుకు పాయకరావుపేట, యలమంచిలి, తుని నియోజకవర్గాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. వారి కేరింతలు..కరతాళ ధ్వనులు, నినాదాలతో సభప్రాంగణం హోరెత్తింది. పాయకరావుపేట సూర్యమహల్ జంక్షన్ నుంచి జాతీయరహదారిపై వై జంక్షన్ వరకూ రహదారులు కిక్కిరిశాయి.

సీఎం పర్యటన సాగింది ఇలా..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయనగరం జిల్లా బొబ్బిలిలో సభ ముగించుకుని మధ్యాహ్నం 2 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి పాయకరావుపేటలో మంగవరం రోడ్డు సమీపంలో గల హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన 2.13 గంటలకు పాయకరావుపేట సూర్యమహాల్ జంక్షన్ వద్ద సభాస్థలికి చేరుకున్నారు. మధ్యాహ్నం 2.20 గంటల నుంచి 2.53 గంటల వరకూ బహిరంగ సభ జరిగింది. ప్రసంగం తరువాత సీఎం అక్కడ నుంచి 3.05 గంటలకు బయలుదేరి హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి 3.15 గంటలకు హెలికాప్టర్‌లో ఏలూరు బయలుదేరారు.

మళ్లీ మళ్లీ మీరే సీఎం కావాలి

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగం ఆద్యంతం ప్రజలను ఉర్రూతలూగించింది. అరగంట పాటు సాగిన ప్రసంగానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఒకవైపు చంద్రబాబు చేస్తున్న కుట్రలు, బూటకపు వాగ్దానాలను చీల్చి చెండాడుతూనే.. మరోవైపు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేశారు. చంద్రబాబు కుయుక్తులు చిత్తు చేసేందుకు, ఎల్లో మీడియా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు 'మేము సైతం సిద్ధం' అంటూ జనం నినదించారు. సీఎం ప్రసంగిస్తున్నంత సేపు అభిమానులు ఉత్సాహంగా కనిపించారు. సీఎం జగన్ ప్రసంగిస్తు న్న సమయంలో వన్స్ మోర్ సీఎం సార్ అన్న నినాదాలతో సభాప్రాంగణం మార్మోగిపోయింది. అన్నా.. నిన్ను సీఎంగా చేసుకునేందుకు మేమంతా సిద్ధం అంటూ ప్లకార్డులతో హోరెత్తించారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టో పేపర్‌ను చూపిస్తూ .. బాబు చేసిన మోసాలను సీఎం జగన్ వివరిస్తుంటే.. చంద్రబాబు వద్దు.. జగనన్నే ముద్దు అంటూ జనం నినాదాలు చేశారు. ఎన్నికలకు సిద్ధమా..? అని సీఎం జగన్ అన్న వెంటనే... మేమంతా సిద్ధమని సభలో ఉన్న వారంతా ఉత్సాహంగా బదులిచ్చారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను పరిచయం చేసిన సీఎం

'మన పార్లమెంట్ అభ్యర్థిగా మీలో ఒక్కడైన మీ లోకల్‌ని...ముత్యాలనాయుడిని నిలబెడుతున్నాను. మీ చల్లని ఆశీస్సులు..దీవెనలతో ఆశీర్వదించండి' అని సీఎం కోరారు. పాయకరావుపేట నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న కంబాల జోగులు సౌమ్యుడు, మంచివాడు అన్నకు మీ ఆశీస్సులుండాలన్నారు. వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీ సం రామకృష్ణ, ఎంఎస్ఎంఈ చైర్మన్ సూర్యనారాయణరాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొండా రాజీవ్‌గాంధీ పాల్గొన్నారు.

చేపల వల బహూకరణ

సీఎం జగన్‌కు మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీనివాస్ చేపల వల, టోపీ బహూకరించారు. టోపీని జగనన్న తలపై ఉంచి మత్స్యకారులు మురిసిపోయారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వేటనిషేధ కాలంలోనే రూ.10 వేల మత్స్యకార భరోసా ఇచ్చి తమ ఇళ్లలో ఆకలి కేకలు లేకుండా చేశారని కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ఎన్నికలు పేదోడి భవిష్యత్తును నిర్ణయిస్తాయి



ఈ ఎన్నికలు ప్రతి పేదోడి భవిష్యత్తును నిర్ణయిస్తాయి. వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తే పేదోడికి మంచి జరుగుతుంది. అదే టీడీపీకి ఓటు వేస్తే పెత్తందార్లకు మేలు జరుగుతుంది. స్థానికుడినైన నేను అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ నుంచి పోటీ చేస్తున్నాను. నేను పక్కా లోకల్..ప్రజలకు ఏ సమస్య వచ్చినా స్థానికంగా అందుబాటులో ఉంటాను. బీజేపీ నుంచి బ్యాంక్‌లను మోసం చేసిన డబ్బులతో సి.ఎం.రమేష్ నాపై పోటీ చేస్తున్నాడు. పేదోడికి..పెత్తందారులకు మధ్య జరిగే పోటీ ఇది. ఎంపీగా నన్ను, పాయకరావుపేట ఎమ్మెల్యేగా కంబాల జోగులును గెలిపిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.

– బూడి ముత్యాలనాయుడు, వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి

రూ.3 వేల కోట్లతో సంక్షేమం, అభివృద్ధి..



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధితో గ్రామాల రూపురేఖలు మారిపోయాయి.మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. పాయకరావు పేట నియోజక వర్గంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ 58 నెలల పాలనలో రూ.3000 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి జరిగింది. ఇందులో డీబీటీ ద్వారా 2వేల కోట్లు, నాన్ డీబీటీ ద్వారా వెయ్యి కోట్లు మంజూరయ్యాయి. విద్య,వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌ది. జల్ జీవన్ మిషన్ కింద రూ.200 కోట్లతో పాయకరావుపేట నియోజకవర్గంలో 97గ్రామాల్లో ఇళ్లవద్దకే తాగునీరు సరఫరా చేసే పనులు చేపట్టారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతికి తావు లేనిపాలన చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం వైఎస్సార్‌సీపీకి కంచుకోట. బీజేపీ,టీడీపీ,జనసేన దొంగలు కలిసి మాయ మాటలు చెప్పడానికి ఎన్నికల వేళ ప్రజల ముందుకు వస్తున్నారు. వారు చెప్పిన మాయ, అబద్ధపు మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు. రానున్న ఎన్నికలలో ప్రజలంతా టీడీపీని ఓడించి, చంద్రబాబుకు బుద్ధి చెప్పాలి.

– కంబాల జోగులు ఎమ్మెల్యే అభ్యర్థి

దళితులకు అండగా సీఎం జగన్



దళితుడైన తనకు గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారు. ఇప్పుడు రాజ్యసభకు పంపి దళితులకు అండగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిలుస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న దళితులంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించే బాధ్యతను తీసుకోవాలి. మళ్లీ సీఎంగా వైఎస్ జగన్ వస్తే దళితులంతా సంతోషంగా ఉంటారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దళితుల శ్రేయస్సు కోసం పనిచేసింది. గత టీడీపీ హయాంలో దళితులపై దాడులు జరిగాయి. ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలి.

– గొల్ల బాబూరావు, రాజ్యసభ సభ్యుడు



బూడి ముత్యాలనాయుడు, కంబాల జోగులును పరిచయం చేస్తున్న సీఎం



పేట సభలో జన తరంగం



జై జగన్ అంటూ యువత కేరింతలు

సామాజిక పింఛన్ల పంపిణీ ప్రారంభం

- ఇంటి వద్ద 50,509 మందికి రూ.13,35,11,500 అందజేత
- బ్యాంక్ ఖాతాల్లో 34,418 మందికి రూ.10,32,56,000 జమ

తుమ్మపాల: జిల్లాలో మే నెల సామాజిక పింఛన్ల పంపిణీని అధికారులు ప్రారంభించారు. మొదటి రోజు బుధవారం రూ.23,67,67,500 నగదు బట్వాడా చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో మంచంపై ఉన్నవారిలో 74.92 శాతం మందికి సచివాలయ సిబ్బంది నేరుగా నగదు అందజేసినట్టు డీఆర్డీఏ పీడీ కె.శచీదేవి తెలిపారు. జిల్లాలో ఇళ్లవద్ద 67,420 మందికి రూ.17,87,94,000 నగదు పంపిణీ చేయాల్సి ఉండగా బుధవారం 50,509 మందికి రూ.13,35,11,500 నగదు పంపిణీ పూర్తయిందన్నారు. మిగిలిన వారికి కూడా త్వరగా పంపిణీ చేస్తామని చెప్పారు. డీబీటీ ద్వారా 1,97,790మందికి జమ చేయవలసి ఉండగా 34,418 మంది బ్యాంకు ఖాతాల్లో రూ.10. 32 కోట్ల నగదు జమ అయినట్టు చెప్పారు. మిగిలిన వారికి కూడా త్వరితగతిన ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. టెక్నికల్ సమస్యలతో రిజెక్ట్ అయితే సచివాలయ సిబ్బంది ఇంటికే అందిస్తారని చెప్పారు.



కశింకోటలో నడవలేని లబ్ధిదారునికి ఇంటికి వెళ్లి పింఛన్ సొమ్ము అందజేస్తున్న సచివాలయ ఉద్యోగి

మత్స్యకార జీవనభృతికి నేటి నుంచి ఎంపిక

తుమ్మపాల: మత్స్యకారులకు చేపల వేట నిషేధ కాలంలో ప్రభుత్వం చెల్లిస్తున్న జీవన భృతికి ఎన్నికల కమిషన్ అనుమతితో ఈ నెల 2న ఎన్యూమరేషన్ ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 15 నుంచి 61 రోజుల పాటు సముద్ర జలాల్లో చేపల వేట నిషేధిస్తూ ప్రభుత్వం జీవో ద్వారా ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసినదే. నిషేధ కాలంలో వారికి జీవన భృతిగా రూ.10 వేలు అందిస్తోంది.

ఈవీఎంల రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి

తుమ్మపాల: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎన్నికల పరిశీలకులు దల్జీత్ సింగ్ మంగత్, డాక్టర్ పి.రాకేష్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో ఈవీఎంల రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ జరిగింది. రెండో విడతలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్లను కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. బీయూలు, సీయూలు వీవీ ప్యాట్ 20 శాతం రిజర్వులో ఉంచుతామని కలెక్టర్ తెలిపారు. గత నెలలో జిల్లా కేంద్రంలోని ఈవీఎం గొడౌన్‌లో ఈవీఎంలను మొదట విడతగా ర్యాండమైజేషన్ చేసి సీల్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, ఎంపీ అభ్యర్థులు, వారి ఏజెంట్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎన్నికల పరిశీలకులు దల్జీత్ సింగ్ మంగత్, డాక్టర్ పి.రాకేష్‌కుమార్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్‌శెట్టి

మళ్లీ జగన్‌బాబే రావాలి

వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం పాయకరావుపేటలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభ జన సంద్రాన్ని తలపించింది. తమ అభిమాన నేతను చూసేందుకు నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాది మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, అవ్వాతాతలు తరలివచ్చారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా పాయకరావుపేట పట్టణంలో మెయిన్ రోడ్డుపై జగనన్న రాకకోసం గంటల తరబడి ఎదురు చూసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జగనన్న కాన్వాయ్‌పై పూలవర్షం కురిపిస్తూ జేజేలు పలికారు. ఈ సందర్భంగా ఈ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అమలైన సంక్షేమం, అభివృద్ధిపై పలువురు అభిమానులు తమ మనోగతాన్ని సాక్షితో పంచుకున్నారు.

- నక్కపల్లి

- ముక్త కంఠంతో నినదించిన 'పేట'



పాయకరావుపేటలో అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



జగనన్న కోసం మండుటెండలో..





ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అభివాదం చేస్తున్న మహిళలు

జగన్‌బాబంటే అభిమానం..



జగన్‌బాబును చూసేందుకు ఇంత ఎండలో వచ్చేను. ఆ బాబంటే మాకెంతో అభిమానం. నా పెనిమిటికి వలంటీరు ద్వారా పింఛను ఇంటికి పంపిత్తున్నాడు. మా మనవలకు అమ్మఒడి వత్తంది. ఎవరి వద్దకు ఎల్లకుండా అన్ని పథకాలు మాకే అందిత్తున్నాడు. ఆ బాబే మళ్లీ రావాలి. మా ఓట్లన్నీ జగన్‌బాబుకే..

– కోన వీరమ్మ, రామచంద్రపాలెం, కోటవురట్ల మండలం

ఆయనలా పరిపాలన సేయనేరు..



జగన్‌బాబు నా పెద్దకొడుకు లాంటోడు. పింఛనీ ఇత్తన్నాడు. రైతుభరోసా వత్తంది. ఆసరా వత్తంది. ఇంతకంటే ఏం కావాలి మాకు. ఆ బాబు మన జిల్లాలోకి ఎక్కడకు వచ్చినా ఎల్తాను. మొన్న అనకాపల్లి వచ్చేడు ఎల్లేను. పేదల కట్టాలు తెలిసిన మారాజు. ఆ బాబంటే సచ్చేంత అభిమానం, ఇంతకంటే మాటల్లో సెప్పలేను. మళ్లీ ఆ బాబే ముఖ్యమంత్రి అవ్వాలి.

– కాళ్ల రమణమ్మ, రామచంద్రపాలెం

అందరికీ మంచి సేత్తున్నాడు..



మాకేమీ పథకాలు పెద్దగా రాకపోయినా.. అందరికీ మంచి సేత్తున్నాడు. మాకు ఈయాల కాకపోతే మరోరోజు వత్తాయి. మాకు ఇప్పుడు ఏమీ రానేదని, ఆ బాబును వదిలేసుకోము. ఆ బాబే మళ్లీ ముఖ్యమంత్రి కావాలి. ఇక్కడకు వత్తన్నాడంటే సూడ్డానికి వచ్చేము. ఎండ ఎంతసేపు ఉంటాది. ఆ బాబు మళ్లీ ఎల్లిపోతాడు.

– వెంకటలక్ష్మి, సత్యవరం, పాయకరావుపేట మండలం

మా గుండెల్లో జగనన్న పదిలం



మేము మత్స్యకారులం. మాకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు. ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేలా మా ఊళ్లో ప్రచారం చేస్తున్నాం. అమ్మఒడి, రైతు భరోసా, డ్వాక్రా రుణాలు ఇలా చెప్పిన అన్ని పథకాలు అమలు చేశారు. చంద్రబాబును నమ్మే పరిస్థితి లేదు. గతంలో చెప్పినవి చేయలేదు కదా.. ఇప్పుడు ఎలా నమ్ముతాం.

– వెంకటలక్ష్మి, వెంకటనగరం, పాయకరావుపేట

సంక్షేమ లబ్ధితో కిరాణా కొట్టు పెట్టా..



జగనన్న పుణ్యమా అని మా డ్వాక్రా గ్రూపునకు రూ.7.50 లక్షలు రుణమాఫీ అయింది. ఒక్కొక్కరికి రూ.75 వేల ఆర్థిక సాయం అందింది. వైఎస్సార్ చేయూత, సున్నా వడ్డీ వస్తోంది. పిల్లలకు అమ్మఒడి ఇస్తున్నారు. ఈ డబ్బులతో కిరాణా కొట్టు పెట్టుకున్నాను. రెండు గేదెలు కొని పాల వ్యాపారం చేస్తున్నాను. జగనన్నను మళ్లీ గెలిపించుకుంటాం.

– యశోద, వెంకటనగరం

ఎన్ని హామీలిచ్చినా చంద్రబాబును నమ్మం..



మా కుటుంబంలో చాలా మంది అమ్మఒడి, ఆసరా, చేయూత, సున్నావడ్డీ వంటి పథకాలు అందుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ పథకం మాలాంటి పేదోళ్లకు ఎంతో ధైర్యాన్నిస్తోంది. పైసా ఖర్చు పెట్టకుండా పెద్దా సుపత్రులకు వెళ్లే అవకాశం కల్పించారు. పేదలకు మేలు చేస్తున్న నాయకుడ్ని అభిమానించడంలో తప్పులేదు. చంద్రబాబు ఎన్ని హామీలిచ్చినా నమ్మం.

– ఏనుగుపల్లి ఈశ్వరి, ఇందిరాకాలనీ

సర్పంచ్ సహా 150 కుటుంబాలు టీడీపీకి గుడ్‌బై



ఎమ్మెల్యే గణేష్ సమక్షంలో పార్టీలో చేరిన సర్పంచ్ వెంకటరమణ, టీడీపీ కుటుంబాలు



గంధవరానికి చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలకు పార్టీ కండువాలు వేసి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



ఎమ్మెల్యే రమణమూర్తిరాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న కుంచవానిపాలెం టీడీపీ శ్రేణులు

- ఎమ్మెల్యే గణేష్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిక

నర్సీపట్నం: మాకవరపాలెం మండలం బూరుగుపాలెంలో టీడీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గ్రామ సర్పంచ్‌తోపాటు వార్డు మెంబర్లు, 150 టీడీపీ కుటుంబాలవారు వైఎస్సార్‌సీపీలో చేరారు. సర్పంచ్ ఒబ్బలరెడ్డి వెంకటరమణ తన అనుచరులతో బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరి చేరికతో పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు. సర్పంచ్ వెంకటరమణ మాట్లాడుతూ కష్టపడి పని చేసినా తనకు టీడీపీలో గౌరవం దక్కలేదన్నారు. అందుకే ఆ పార్టీని వీడానన్నారు. బూరుగుపాలెం నుంచి అత్యధిక మెజార్టీ తీసుకువస్తానన్నారు. పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, రుత్తల ఎర్రాపాత్రుడు, మాకవపాలెం మండలం ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, డాక్టర్ లక్ష్మీకాంత్, చింతకాయల వరుణ్ పాల్గొన్నారు.

గంధవరం నుంచి టీడీపీ, జనసేనకు చెందిన 40 కుటుంబాలు..

చోడవరం: వైఎస్సార్‌సీపీకి రోజురోజుకీ అన్ని వర్గాల మద్దతు పెరుగుతోంది. చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ గెలుపునకు కృషి చేసేందుకు పెద్దసంఖ్యలో యువకులు ముందుకు వస్తున్నారు. మండలంలోని గంధవరం గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన పార్టీల నుంచి 40 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో బుధవారం చేరాయి. వారికి ధర్మశ్రీ పార్టీ కండువాలు వేసి సాదరంగా స్వాగతం పలికారు. ధర్మశ్రీని గెలిపించడానికి తామంతా కృషిచేస్తామని వారంతా తెలిపారు. పార్టీల చేరిన వారిలో ఎలమంచిలి శ్రీనువాసరావు, పల్లా అప్పలనాయుడు, పల్లా ఈశ్వరరావు, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, పల్లా కళబ్యూాన్, పల్లా మోహన్‌తోపాటు 40 కుటుంబాల వారు ఉన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు ఆధ్వర్యంలో వీరంతా వైఎస్సార్‌సీపీలో చేశారు.

కుంచవానిపాలెం దళితవాడ నుంచి టీడీపీ శ్రేణులు

మునగపాక: రాష్ట్ర బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాండ్రేగుల చందు ఆధ్వర్యంలో మండలంలోని కుంచవానిపాలెం దళితవాడకు చెందిన పలువురు టీడీపీ శ్రేణులు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ నేత ఇందల నాయుడు పాల్గొన్నారు.

గండివానిపాలెం నుంచి

అచ్యుతాపురం: మండలంలోని దోసూరు శివారు గండివానిపాలెంకు చెందిన టీడీపీ నేతలు బుధవారం వైఎస్సార్ సీపీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే కన్నబాబు రాజు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీకి చెందిన గండి నరేశ్, గండి అప్పలనాయుడు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కో ఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నాగయ్యపేటలో పార్టీలో చేరిన వారితో మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ



ఎమ్మెల్యే కన్నబాబుతో గండివానిపాలెం నేతలు

నాగయ్యపేటలో

దేవరాపల్లి: మండలంలోని నాగయ్యపేట నుంచి రెండు టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. బుధవారం ఇక్కడ ఎన్నికల ప్రచారం భాగంగా విచ్చేసిన వైఎస్సార్‌సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ సమక్షంలో గ్రామానికి చెందిన ఒనుము ముత్యాలనాయుడు, గేదెల నాయుడు కుటుంబాలు పార్టీలో చేరాయి. వీరికి ఆమె పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు పాల్గొన్నారు.

కల్యాణ వైభోగమే..!



త్రిదండి చినజీయర్ స్వామి సమక్షంలో శ్రీనివాసుడి కల్యాణోత్సవాన్ని జరిపిస్తున్న వేద పండితులు

- త్రిదండి చినజీయర్ స్వామి సమక్షంలో..
- మైహోంలో నేత్ర పర్వంగా శ్రీనివాస కల్యాణం

యలమంచిలి రూరల్: మండలంలోని ములకలాపల్లిలో వున్న మై హోం ఇండస్ట్రీ పరిసరాలన్నీ ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి. భూసమేత శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం, త్రిదండి చినజీయర్ స్వామి సమక్షంలో శ్రీవారి కల్యాణోత్సవం ఆద్యంతం ఎంతో ఘనంగా జరిగింది. ప్రత్యేకంగా నిర్మించిన వేదికపై భూ సమేత శ్రీనివాసుడి ఉత్సవమూర్తులను అలంకరించి పూజా కార్యక్రమాలు, అనంతరం శ్రీవారి కల్యాణోత్సవాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన త్రిదండి చిన జీయర్ స్వామి భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. కలియుగంలో శ్రీనివాసుడి కల్యాణాన్ని తిలకించడం గొప్ప అదృష్టమని చెప్పారు. శ్రీవారిని కొలిచే ప్రాంతాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా మై హోం గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావు, శ్రీకుమారి దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. యలమంచిలి ఎమ్మెల్యే యువీ రమణమూర్తిరాజు స్వామివారిని దర్శించుకున్నారు. కల్యాణం అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం కల్యాణ శ్రీనివాసుడిని గరుడ వాహనంపై ఊరేగించారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) వీహెచ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



జూపల్లి రామేశ్వరరావుకు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న చినజీయర్ స్వామి

కార్మికుల సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట

- మేడే వేడుకలో అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: కార్మికుల సంక్షేమానికి సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని ఎం. అలమండలో గౌరీ శంకర భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం నిర్వహించారు. బుధవారం ఆయన ఇక్కడ మే డే జెండాను ఆవిష్కరించి భవన నిర్మాణ కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, సర్పంచ్ దాడి జగన్, మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీశంకర్, ఎంపీటీసీ పోతల వెంకటరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి బండారు ప్రసాదరావు, పాల సంఘం అధ్యక్షుడు పొలిపిరెడ్డి రమణ, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కర్రి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మే డే జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు

రైలు ఢీకొని సెక్యూరిటీ గార్డు మృతి

- బయ్యవరంలో ఘటన

కశింకోట: మండలంలోని బయ్యవరం రైల్వే స్టేషన్‌లో బుధవారం రైలు ఢీకొని సెక్యూరిటీ గార్డు మృతి చెందాడు. తుని రైల్వే ఎస్‌ఐ అబ్దుల్ మారూఫ్ వివరాల ప్రకారం.. విశాఖ నుంచి విజయవాడ వైపు వెళుతున్న రైలు పట్టాలు దాటుతున్న బంగారమ్మపాలేనికి చెందిన మారేడుపూడి కమల్(20)ను ఢీకొంది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహం తునాతునకలై ఛిద్రంగా మారింది. మృతుడు ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీ తరఫున బయ్యవరం యార్డులో షిప్పింగ్ కంపెనీకి గార్డుగా పని చేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా ప్రమాదానికి గురైనట్టు ఎస్‌ఐ తెలిపారు. మృతదేహానికి అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం పూర్తిచేసి బంధువులకు అప్పగించామన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పేపరు ప్లేట్ల తయారీ పరిశ్రమలో అగ్నిప్రమాదం

- రూ.6 లక్షల ఆస్తి నష్టం



పేపరు ప్లేట్ల తయారీ పరిశ్రమలో మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

యలమంచిలి: పట్టణంలోని వై జంక్షన్ వద్ద పేపరు ప్లేట్ల తయారీ పరిశ్రమలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. యలమంచిలి అగ్నిమాపక శాఖాధికారి డి.రాంబాబు వివరాల మేరకు... ఇక్కడ గాజువాక- యలమంచిలి బైపాస్ రోడ్డులో పెట్రోల్ బంక్‌కు ఎదురుగా శేషగిరి సాకేత్ పేపర్ ప్లేట్ల తయారీ పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారం మేరకు హుటాహుటిన సంఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేశారు. సకాలంలో స్పందించడంతో విలువైన మిషనరీని మంటల నుంచి రక్షించారు. కంపెనీ లోపల రూ.10 లక్షల విలువ చేసే స్టాక్ సామగ్రి మంటల్లో కాలిపోయినట్లు కంపెనీ యజమాని సీహెచ్.వి నర్సింహమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



మాకవరపాలెం: మండలంలోని జడ్.గంగవరం సమీపంలోని మామిడి తోటలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం దర్శనమివ్వడంతో బుధవారం ఈ ప్రాంతంలో కలకలం రేపింది. దీంతో స్థానికులు ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్‌ఐ రామకృష్ణారావు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయసు 30 ఉంటుందని, వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. మృతుడి మొహంపై రక్తగాయాలు ఉండటంతో ఎవరైనా హత్య చేశారా ? అన్న కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించామన్నారు.

నడిరోడ్డుపై తాపీమేస్త్రి దారుణ హత్య

- బుచ్చెయ్యపేటలో రాత్రి ఇరువురి మధ్య గొడవ
- తెల్లారితే కత్తితో దాడి
- పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయిన నిందితుడు
- బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తుల ఆందోళన
- సీఐ, ఎస్‌ఐల హామీలతో శాంతించిన గ్రామస్తులు



బుచ్చెయ్యపేట పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగిన గ్రామస్తులు



రక్తపు మడుగులో మృతదేహం



అచ్చింనాయుడు(ఫైల్)

బుచ్చెయ్యపేట: నడిరోడ్డుపై వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. బుచ్చెయ్యపేటలో బుధవారం వేకువ జాము 6 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై వస్తుండగా, నిందితుడు వెంబడించి కత్తితో దాడి చేసి చంపడంతో స్థానికంగా సంచలనమైంది. తెల్లారే నిద్ర నుంచి లేచిన వారంతా నడిరోడ్డుపై రక్తపు మడుగులో మృతదేహం ఉందని తెలుసుకుని ఉలిక్కిపడ్డారు. ఎటువంటి ఆస్తి, భూ తగాదాలు లేని ఇరు కుటుంబాల మధ్యన చిన్నపాటి గొడవ హత్యకు దారి తీయడంతో విస్తుపోయారు. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పోలీసు స్టేషన్‌ను ముట్టడించారు. గ్రామస్తులు కథనం మేరకు... బుచ్చెయ్యపేటకు చెందిన తాపీమేస్త్రి తాటికొండ అచ్చింనాయుడు(47), గంట్రెడ్డి శ్రీను మంగళవారం రాత్రి తమ గ్రామంలో గొడవ పడ్డారు. తాగిన మైకంలో శ్రీను అచ్చింనాయుడుపై నోరు జారడంతో ఇరువురి మధ్యన వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో అచ్చింనాయుడును తన కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకెళ్లిపోయారు. బుధవారం ఉదయం అచ్చింనాయుడు తన ఇంటి నుంచి పాలు తీయడానికి ద్విచక్ర వాహనంపై కళ్లానికి వెళ్తుండగా రోడ్డుపై మాటు వేసిన శ్రీను కత్తితో దాడి చేశాడు. అతడి ముఖంపై బలంగా దాడి చేయడంతో కింద పడిపోయాడు. ప్రాణ భయంతో తన ఇంటి వైపు పరుగు తీస్తుండగా వెంబడించి విచక్షణ రహితంగా నరికి చంపేశాడు. చుట్టు పక్కల వారు వచ్చి చూసేసరికి అప్పటికే రక్తపు మడుగులో మృతి చెందాడు. నిందితుడు పక్కనే పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. ఘటనా స్థలానికి చేరుకున్న బాధిత కుటుంబ సభ్యులు రక్తపు మడుగులో మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు.

పోలీస్ స్టేషన్ ముట్టడి...

అందరితో కలుపుగోలుగా ఉండే అచ్చింనాయుడు హత్యకు గురవడంతో గ్రామస్తులు జీర్ణించుకోలేకపోయారు. ఆగ్రహంతో వందలాది మంది పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. నిందితుడు శ్రీనును బయటకు వదలాలని, వాడ్ని చంపేస్తామని పోలీసులతో వాగ్వావాదానికి దిగారు. వీరిని అదుపు చేయలేకపోవడంతో కొత్తకోట సీఐ అప్పలనాయుడు చోడవరం, అనకాపల్లి, కొత్తకోట సర్కిల్ పరిధిలోని 10 మంది ఎస్‌ఐలు తమ సిబ్బందితో వచ్చి వారిని శాంతింపజేశారు. నిందితుడికి తగిన శిక్ష పడేలా చేస్తామని సీఐ హామీ ఇవ్వడంతో శాంతించారు.

హతుడు కుమారుడు పవన్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్‌ఐ ఈశ్వరరావు తెలిపారు. మృతదేహాన్ని అనకాపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించి శవ పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య పార్వతితోపాటు ఇద్దరు మగ పిల్లలు, కుమార్తె ఉన్నారు.

క్లుప్తంగా

నేడు లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక అలంకరణ

అనకాపల్లి: స్థానిక గవరపాలెం దిబ్బవీధి కొబ్బరితోటలో శ్రీ వరహ లక్ష్మీనృసింహస్వామికి గురువారం లక్ష్మీనరసింహ కవచం అలంకరణ, స్వర్ణ సంపెంగ పుష్పాలతో అర్చన నిర్వహించనున్నట్లు ఆలయ ప్రతినిధి మళ్ల రామచంద్రరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి ఈ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా ప్రభాకరరావు



యలమంచిలి రూరల్: యలమంచిలి పురపాలక సంఘం ఇన్‌చార్జ్ కమిషనర్‌గా స్థానిక మున్సిపల్ మేనేజర్ డి.ప్రభాకరరావు నియమితులయ్యారు.ఇక్కడ కమిషనర్‌గా పనిచేస్తున్న కె.ఎ.కొండలరావు గత నెల 30న పదవీ విరమణ చేశారు. దీంతో బుధవారం నుంచి ప్రభాకరరావు ఇన్‌చార్జ్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభాకరావుకు పురపాలక సంఘ కార్యాలయంలో వివిధ విభాగాలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. పట్టణాభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన చెప్పారు.

ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ సరఫరాకు చర్యలు

సాక్షి ఎఫెక్ట్..



ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

మునగపాక: స్థానిక ఇందిరమ్మ కాలనీ వాసుల వెతలు తీరాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుకు గురికావడంతో విద్యుత్ సరఫరా లేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై బుధవారం సాక్షి దినపత్రికలో విద్యుత్ సరఫరాకు అంతరాయం అనే శీర్షికన వార్త రావడంతో అధికారులు స్పందించారు. సంబంధిత ఏఈ గోపి ప్రత్యేక చర్యలు చేపట్టారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేపట్టి బుధవారం వినియోగంలోకి తీసుకువచ్చారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

బందోబస్తుకు ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసులు



ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసులతో మాట్లాడుతున్న సీఐ బుచ్చిరాజు

అచ్యుతాపురం: సార్వత్రిక ఎన్నికల్లో బందోబస్తులో పాల్గొనేందుకు అచ్యుతాపురానికి ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసులు వచ్చారు.రాజస్థాన్ నుంచి వచ్చిన వీరికి సీఐ బుచ్చిరాజు స్వాగతం పలికి పూడిమడక తుపాను షెల్టర్ కేంద్రంలో వసతి ఏర్పాటు చేశారు.ఎన్నికలు పూర్తి అయ్యే వరకూ వీరు స్థానిక పోలీసులకు సహకరించనున్నారు.

ప్రైవేటు స్కూళ్లకు 64 మంది ఎంపిక

యలమంచిలి రూరల్: విద్యాహక్కు చట్టం ప్రకారం మండలంలోని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూళ్లలో 25 శాతం ఫ్రీ సీట్లు భర్తీ చేయడంలో భాగంగా మొదటి విడతగా 64 మంది విద్యార్థులు ఎంపికైనట్టు ఎంఈవో-1 వై.మీనాక్షి బుధవారం తెలిపారు.విద్యార్థులకు ఏఏ పాఠశాలలు కేటాయించారనే విషయాన్ని వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేశామన్నారు. వీరందరూ ఈ నెల 2వ తేదీ నుంచి 10వ తేదీ లోగా ఆయా స్కూళ్లలో ఆధార్ కార్డు,ఆదాయ ధ్రువీకరణ పత్రం,బర్త్ సర్టిఫికెట్,కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి ప్రవేశం పొందాలని ఆమె సూచించారు.

సూర్యనారాయణ సేవలు చిరస్మరణీయం

మునగపాక:నాగులాపల్లి అభివృద్ధిలో సూర్యనారాయణ కృషిచాలా ఉందని, ఆయన సేవలు చిరస్మరణీయమనిమాజీ సర్పంచ్ యల్లపు భాస్కరరావు అన్నారు. బుధవారం నాగులాపల్లిలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ దివంగత యల్లపు వెంకట సూర్యనారాయణ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముందుపాలకేంద్రం ఆవరణలో సూర్యనారాయణవిగ్రహంవద్దనివాళులర్పించారు.

జోరుగా..హుషారుగా



నాగులాపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ



టి.సిరసపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న సర్పంచ్ ధనలక్ష్మి



తిమ్మరాజుపేట క్లస్టర్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ జగన్నాథరావు



దిమిలిలో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం



కొత్తఅక్కిరెడ్డిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ గొర్లి సూరిబాబు



పెల్లివారి దిబ్బలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మందపాటి సునీత, జానకీరామరాజు



చిప్పాడలో ప్రచార పత్రాలను అందజేస్తున్న జెడ్పీటీసీ లాలం రాంబాబు

మునగపాక: అభ్యర్థుల విజయం కోసం పార్టీ శ్రేణులు జోరుగా, హుషారుగా ప్రచారం చేస్తున్నాయి. ఇంటింటికీ వెళ్లి ఓట్లు వేయాలని కోరుతున్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ యు.సుకుమారవర్మ మండలంలోని నాగులాపల్లిలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా యు.వి. రమణమూర్తి రాజును, ఎంపీగా బూడి ముత్యాలనాయుడు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాండ్రేగుల చందు, సర్పంచ్ జామి చినమ్మలు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,వైస్ ఎంపీపీ చిందాడ దేవి,ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్,మాజీ వైస్ ఎంపీపీ దొడ్డి వరహా సత్యనారాయణ,పీఏసీఎస్ అధ్యక్షుడు మల్ల ఉమా మహేశ్వరరావు,పాలసంఘ అధ్యక్షులు దొడ్డి బుజ్జి, పార్టీ నేతలు బొడ్డేడ బుజ్జి,సంతోష్, జ్యోతి, భీశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. టి.సిరసపల్లిలో సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.మద్దాల నాగప్పారావు,బొడ్డేడ జగ్గప్పారావుతదితరులు పాల్గొన్నారు. తిమ్మరాజుపేటలో మంగళవారం రాత్రి నిర్వహించిన ప్రచారంలో మాజీ సర్పంచ్ శరగడం జగన్నాథరావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాండ్రేగుల జగన్, ఎంపీటీసీ శరగడం అప్పలనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

రాంబిల్లి: మండలంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. బుధవారం పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ ఎస్.వి. సూర్యనారాయణ, మండల సచివాలయ కన్వీనర్ రామకృష్ణతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నబాబు, ఎంపీ అభ్యర్థి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. దిమిలిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అనకాపల్లి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని ఎంపీపీ గొర్లి సూరిబాబు కోరారు. గోపాలపురం పంచాయతీ కొత్త అక్కిరెడ్డిపాలెంలో బుధవారం రాత్రి గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెర్రిపోతుల లక్ష్మి, పార్టీ నాయకులు అక్కిరెడ్డి రమణబాబు, గంతకోరు చిన్నారావు, అక్కిరెడ్డి శ్రీను, పీఏసీఎస్ డైరెక్టర్ నారిపిన్ని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

82వ వార్డులో

స్థానిక 82వ వార్డు పరిధి ఆర్టీసీ కాంప్లెక్స్ రహదారిలో పల్లెవారిదిబ్బలో కార్పొరేటర్ మందపాటి సునీత, జానకీరామరాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందపాటి సునీత మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు దాడి భోగలింగేశ్వరరావు, గొన్నాబత్తుల వెంకటరమణ, దాడి సూరిబాబు, గైపూర్ రాజు, మొగలపల్లి సుబ్బారావు, పిల్ల నాగప్పారావు, కర్రి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

చిప్పాడలో..

అచ్యుతాపురం: మండలంలోని చిప్పాడలో జెడ్పీటీసీ లాలం రాంబాబు బుధవారం ఇంటింటా ప్రచారం చేశారు.సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా బూడి ముత్యాలనాయుడును, ఎమ్మెల్యేగా కన్నబాబు రాజును గెలిపించాలంటూ కరపత్రాలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అందజేశారు.

స్వతంత్ర అభ్యర్థి ఇంటింటా ప్రచారం

కశింకోట: స్థానిక గవరపేటలో స్వతంత్ర అభ్యర్థి ఆళ్ల సత్తిరాజు బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాను గెలిస్తే చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

జగనన్నను మరోసారి సీఎంగా ఆశీర్వదించండి



దిమిలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి రమణమూర్తి రాజు

రాంబిల్లి: సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే జగనన్నను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబు) కోరారు. బుధవారం ఆయన మురకాడ, కట్టుబోలు, దిమిలి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ప్రకటించిన మేనిఫెస్టోను వివరిస్తూ ఓటు వేయాలని కోరారు. చంద్రబాబు హామీలను నమ్మవద్దన్నారు. ఎటువంటి అక్రమాలకు తావులేకుండా ఇంటి వద్దకే పథకాలు అందాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ రావాలన్నారు.

డిజిటల్ ప్రావీణ్యంతో శక్తివంతం కావాలి



కొయిలాడ రామ్మోహనరావు

తుమ్మపాల: డిజిటల్ నైపుణ్యంతో విద్యార్థులు శక్తివంతం కావాలని ఏఎంఏఎల్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం మాజీ అధిపతి కొయిలాడ రామ్మోహనరావు అన్నారు. పట్టణంలో శ్రీ గౌరీ గ్రంథాలయంలో కంప్యూటర్ శిక్షణ తరగతులను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా, అవసరమైన కంప్యూటర్ శిక్షణను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, సభ్యులు సామాజికవేత్త పిల్లా కొటేశ్వరరావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్, శిక్షకులు శరగడం కిశోర్, ఇ.ఇందిర, కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

- మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి
- రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్‌కు ఘన సన్మానం



కొండలరావు దంపతులను సత్కరిస్తున్న చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి,కౌన్సిలర్లు

యలమంచిలి రూరల్: సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని, మెరుగైన సేవలందించిన వారు ఎప్పుడూ గుర్తుండిపోతారని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. పదవీ విరమణ చేసిన యలమంచిలి మున్సిపల్ కమిషనర్ కొండలరావును స్థానిక టీఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. కమిషనర్ కొండలరావు యలమంచిలి ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధుల మన్ననలు అందుకునేలా పనిచేశారని ప్రశంసించారు. అనంతరం దుశ్శాలువాలు,పూలమాలలు,జ్ఞాపికలతో కమిషనర్‌ను సత్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు అర్రెపు సత్య గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు,దూది నర్సింహమూర్తి,పిట్టా సత్తిబాబు,ప్రగడ రమణ,పిల్లా త్రినాథరావు,కొటారుకొండబాబు,ఏబీఎల్‌రాజు,చిన్న శ్రీను,దాసరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమక్షంలో..

పదవీ విరమణ పొందిన మున్సిపల్ కమిషనర్ కొండలరావుకు మంగళవారం రాత్రి ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో పలువురు అధికారులు, పట్టణ ప్రజలు ఘనంగా సత్కరించారు. పురపాలక ఆర్డీ నాగరాజు, ఎంపీడీవో అప్పలనాయుడు,మున్సిపల్ మేనేజర్ ప్రభాకరరావు,ఆర్వో నీలిమ,శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి,అనకాపల్లి జోనల్,నర్సీపట్నం కమిషనర్లు, పలువురు అధికారులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మి మోసపోవద్దు



సమావేశంలో మాట్లాడుతున్న సూరిశెట్టి రమణఅప్పారావు

తుమ్మపాల: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి సూరిశెట్టి రమణఅప్పారావు కోరారు. స్థానిక రింగ్‌రోడ్డులో పార్టీ ఆఫీసులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.చంద్రబాబును నమ్మి మోసపోవద్దన్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని చెప్పారు. స్థానికంగా అందరికీ అందుబాటులో ఉండే యువకుడు మలసాల భరత్‌ను, స్థానికుడు, సౌమ్యుడైన బూడి ముత్యాలనాయుడుని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రైతు నాయకులు ఏడువాకుల నారాయణరావు, కాండ్రేగుల రాము, కృష్ణపరమాత్మ, మండల సత్యనారాయణ, తోకల రామారావు పాల్గొన్నారు.

విజయవంతంగా నేత్ర శస్త్ర చికిత్సలు



శస్త్ర చికిత్స తర్వాత తిరిగి వచ్చిన కంటి బాధితులు

అచ్యుతాపురం: బ్రాండిక్స్ అపెరల్ సిటీలో గత ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో గుర్తించిన 25 మందికి విశాఖపట్నంలో విజయవంతంగా శస్త్రచికిత్సలు పూరయ్యాయి. వారు బ్రాండిక్స్ వాహనాల్లో బుధవారం తిరిగి ఇళ్లకు చేర్చారు.

ఘనంగా మేడే వేడుక



ఆర్ఏఆర్ఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న శంకరరావు

యలమంచిలి: యలమంచిలి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ఆటో,భవన నిర్మాణ తదితర కార్మికుల ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు గనిశెట్టి ఏసుదాసు, పలు కార్మిక సంఘాలు సభ్యులు, వై.నూకరాజు, సీహెచ్ వెంకటరమణ,ఆడారి శంకరరావు,అల్లిమళ్ల నాగు,నగిరెడ్డి శివ,పి.లక్ష్మణరావు తదితర్లు పాల్గొన్నారు.

అనకాపల్లి: పట్టణ, మండలంలో పలు ప్రాంతాల్లో మే డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకరరావు, సీఐటీయూ నాయకులు గంటా శ్రీరామ్, కరణం కొండలరావు, జి.నర్సింగ్‌రావు, ఏసు, బొమ్మల రాము, పలకా సత్తిబాబు పాల్గొన్నారు. సీపీఐ కార్యాలయం వద్ద ఆపార్టీ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ జెండాను ఆవిష్కరించారు. ఏటీయూసీ జిల్లా అధ్యక్షుడు పెంటకోట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు పాల్గొన్నారు.

మునగపాక: మండల వ్యాప్తంగా మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మునగపాక ఎస్‌బీఐ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి వి.వి. శ్రీనివాసరావు, సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్.బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు. తోటాడ సెంటర్‌లో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామలక్ష్మి,చూచుకొండలో బ్రహ్మాజీ,వెంకటాపురంలో శ్రీనివాసరావు తదితరులు పతాకావిష్కరణ చేశారు.

కశింకోట:మండలంలోని గ్రామాల్లో బుధవారం మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. సీఐటీయూ జిల్లా నాయకుడు దాకారపు శ్రీనివాసరావు, అంగన్‌వాడీ సంఘ జిల్లా నాయకురాలు మజ్జి నాగశేషు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు తనూజ, శ్యామల, మజ్జి రమణ, ఎం. శ్రీదేవి, కె. శాంతి, కోయిలాడ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి: మండలంలోని పలు ప్రాంతాల్లో బుధవారం కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాంబిల్లిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి. దేముడునాయుడు పతాకావిష్కరణ చేశారు.

పథకాలు కొనసాగాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి



ఏనుగుతునిలో ప్రచార వాహనంపై నుంచి మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి భరత్‌కుమార్



రాజుపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న మలసాల భరత్‌కుమార్

కశింకోట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాకపోతే సంక్షేమ పథకాలు రద్దు అవుతాయని అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ అన్నారు. మండలంలోని నూతలగుంటపాలెం, శివారు అచ్యుతాపురం, త్రిపురవానిపాలెం, ఏనుగుతుని, జెట్టపురెడ్డితుని, చింతలపాలెం గ్రామాల్లో బుధవారం రాత్రి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఆయా గ్రామాల సభల్లో మాట్లాడుతూ గత ఐదేళ్లలో గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు. ఎంపీగా బూడి ముత్యాలనాయుడును, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో భరత్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. పూలదండలు, దుశ్శాలువాలతో సత్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, పార్టీ మండల అధ్యక్షుడు మలసాల కిషోర్, పార్టీ మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు, వైఎస్ ఎంపీపీ నమ్మి మీనా, సర్పంచ్‌లు కొట్టి రాము, కలిగెట్ల నూకరత్నం, కోన అరుణ, పార్టీ నాయకులు కలిగెట్ల నాయుడు, కొప్పాక రామగణేష్, కోన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ కోరారు. స్థానిక జీవీఎంసీ విలీనగ్రామమైన రాజుపాలెంలో మంగళవారం రాత్రి 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమా భాస్కర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటువేయాలని కోరారు. బూటకపు ఎన్నికల మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజలను మోసగించేందుకు టీడీపీ మరోసారి యత్నిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, వైద్యవిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీనరసింహరావు, సూర్యనారాయణమూర్తి దేవస్థానం చైర్మన్ కె.ఎం. నాయుడు, వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు నకిరెడ్డి రాంబాబు, గొల్లవిల్లి చిరంజీవి, రాజు, త్రినాథ్, గుర్రం సత్యారావు, బొగ్గు నాగేంద్ర, సిద్దిరెడ్డి సత్యారావు, పాతిన శ్రీను, నందవరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

- మాకవరంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెదిశెట్టి గోవింద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ సతీమణి నివేదిత మంగళవారం రాత్రి గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు నాగులపల్లి కృష్ణ, చందక వీరనాయుడు, పెదిశెట్టి నాగరాజు, బోయిన గణేష్, నమ్మి గోవిందు, రాము, అప్పారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్

అనకాపల్లి: వృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ తెలిపారు. స్థానిక జార్జిక్లబ్ ఆవరణలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం నెలవారీ సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షుడు కె.వి.గౌరీపతి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న భరత్‌కుమార్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం వృద్ధుల కోసం సమావేశ భవనం నిర్మించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తామని చెప్పారు. గత ఎన్నికల్లో వృద్ధులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని, మరో సారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సంఘం సభ్యులు భరత్‌కుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయశాస్త్రి, సంఘం సభ్యులు ఎం.బి.వి.స్వామి, విల్లూరి సత్యనారాయణ, వి.వి.సుబ్బారావు, కుండల రామకృష్ణ, జి.భీమేశ్వరరావు, ఎ.జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పింఛన్ల పంపిణీ ప్రారంభం

కశింకోట: మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం సచివాలయ సిబ్బంది చేపట్టారు. 10,572 వృద్ధాప్య, వింతంతు, దివ్యాంగ, ఇతర పింఛన్లు ఉన్నాయి. వీటిలో దివ్యాంగులు, వివిధ కారణాల వల్ల ఇళ్ల నుంచి నడిచి రాలేని, బ్యాంకు ఖాతాలు లేని వారు 2,422 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరికి సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. మిగిలిన వారు గురువారం నుంచి బ్యాంకుకు వెళ్లి తమ అక్కౌంట్ల నుంచి పింఛన్ సొమ్ము తీసుకోవాలని, బ్యాంకు అక్కౌంట్‌లో ఏ కారణం చేతనైనా పడకపోతే పింఛన్ సొమ్మును ఈ నెల 3వ తేదీన సచివాలయ సిబ్బంది ద్వారా చెల్లించడానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో శేషుబాబు తెలిపారు. మే డే సందర్భంగా బ్యాంకులకు సెలవు కారణంగా బుధవారం పింఛన్ సొమ్మును పింఛన్‌దారులు పొందలేకపోయారు.

బ్యాలెట్ యూనిట్‌పై అవగాహన



ఈవీఎంల గురించి వివరిస్తున్న అధికారులు

యలమంచిలి రూరల్: పోలింగ్ రోజు బ్యాలెట్ యూనిట్ల ద్వారా ఓటు వినియోగం,ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ గురించి బుధవారం యలమంచిలి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు,వారి ప్రతినిధులకు అవగాహన కల్పించారు. స్మార్ట్ టీవీ ద్వారా ఇందుకు సంబంధించిన వివరాలను అధికారులు వారికి తెలియజేశారు. బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు,వీవీప్యాట్ యంత్రాల సంఖ్య,పోలింగ్ కేంద్రాల సంఖ్య, తాత్కాలిక స్ట్రాంగ్ రూంలో రిజర్వులో ఉన్న యంత్రాల సంఖ్య, వాటి పంపిణీ తదితర విషయాలను వీడియోల ద్వారా వివరించారు. ఒక బ్యాలెట్ యూనిట్‌లో 16 మంది అభ్యర్థుల వరకు పేర్లు నమోదు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. యలమంచిలి అసెంబ్లీ బరిలో 10 మంది అభ్యర్థులే ఉండటంతో ఒకే బ్యాలెట్ యూనిట్ ఉంటుందని రాజకీయపార్టీలకు వివరించారు. గురువారం నుంచి ఈ నెల 6వ తేదీ వరకు ఈవీఎంల పరిశీలన జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ తరఫున కస్పా రవికుమార్,స్వతంత్ర అభ్యర్థులు బోజా నాగేశ్వరరావు,మొల్లేటి రమేష్,వివిధ పార్టీలకు చెందిన బొద్దపు శ్రీను, లాలం సోమునాయుడు పాల్గొన్నారు.

కాపీ పథకాలతో కూటమి మేనిఫెస్టో



మాట్లాడుతున్న బొడ్డేడ లక్ష్మీనరసింహరావు

అనకాపల్లి: కూటమి నేతలు విడుదల చేసిన మేనిఫెస్టోలో బూటకపు హామీలు, కాపీ పథకాలను అందంగా పొందుపరిచారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వైద్యవిభాగం ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీనరసింహరావు అన్నారు. మండలంలో శారద నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ నివాసం వద్ద బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయకుడు సొంతంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలను మరోసారి మోసం చేసే విధంగా కూటమిగా జతకట్టారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలను నాడు విమర్శించి చంద్రబాబు అవే పథకాలను తమ మేనిఫెస్టోలో కాపీ చేశారని ధ్వజమెత్తారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి గద్దెనెక్కిన చంద్రబాబు మరోసారి బూటకపు మేనిఫెస్టోతో గద్దెనెక్కాలని కుయుక్తులు పన్నుతున్నారని చెప్పారు. గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ మాట్లాడుతూ ఓటు అడిగే నైతిక హక్కు టీడీపీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కె.ఎం.నాయుడు, భోగలింగేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్త వాసుపల్లి తాతయ్యలు, అవుభట్ల మల్లేష్ , పట్టణ యువజన విభాగం నాయకులు కిరణ్ బొడ్డేడ పాల్గొన్నారు.



అరకు నియోజకవర్గం పర్యాటకంగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. శీతాకాలంలో మనసును దోచే మంచు అందాలను తిలకించేందుకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు భారీగా వస్తుంటారు. వేసవిలో కూడా వీరి తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది కుటుంబాలకు జీవనాధారమైన పర్యాటక రంగంతోపాటు మిగతా అన్ని రంగాలను అభివృద్ధి చేసింది. ఇవన్నీ అరకు అసెంబ్లీకి బరిలో ఉన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రేగం మత్స్యలింగం విజయానికి దోహదపడనున్నాయి.

గిరిసీమకు మణిహారం


అరకు గిరిజన మ్యూజియం


బొర్రా గుహలు వద్ద జిప్‌లైన్

- దేశ విదేశీ పర్యాటకుల రాకతో మారిన ముఖచిత్రం
- ప్రత్యక్షం, పరోక్షంగా వేలాది కుటుంబాలకు జీవనాధారం
- తూర్పు కనుమల్లో అద్భుత ప్రాంతంగా గుర్తింపు
- ఆంధ్రా ఊటీగా ప్రాచుర్యం
- 238 గ్రామాల పరిధి, 24 వేల ఎకరాల విస్తీర్ణంలో జోలాపుట్టు జలాశయం
- చరిత్రకు సాక్ష్యం మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం
- ప్రపంచవ్యాప్తంగా బొర్రా గుహలకు గుర్తింపు

అనంతగిరి (అరకు): పూర్వం జైపూర్ మహారాజుల పాలనలోని ఏజెన్సీ ప్రాంతం ఉండేది. రాజరికం పోయిన తరువాత.. గిరిజనుల భూముల రక్షణకోసం 1917లో బ్రిటీష్ పాలనలో భూబదలాయింపు చట్టం అమల్లోకి వచ్చింది. స్వాతంత్య్రం అనంతరం 1959లోని భూ క్రమబద్ధీకరణ నిబంధనలు ప్రభుత్వం రూపొందించింది. తరువాత వీటిని 1970లో సవరణ చేసి ఐదవ షెడ్యూల్‌ను అమల్లోకి తీసుకువచ్చింది. తద్వారా గిరిజనులకు ప్రత్యేక హక్కులు కల్పించేలా చట్టాలు రూపొందించింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో అరకు నియోజకవర్గం ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాలను పునర్విభజించింది. గిరిజన ప్రాంతాన్ని పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లాను ఏర్పాటుచే అరకు నియోజకవర్గాన్ని ఈ జిల్లాలో చేర్చింది.

రాజకీయ పోరు

నియోజకవర్గాల పునర్విభజనకు ముందు ఎస్.కోట నియోజకవర్గంలో అరకు, అనంతగిరి, మండలాలు ఉండేవి. విభజనకు ముందు పాడేరు నియోజకవర్గంలో ఉన్న హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు, డుంబ్రిగుడ మండలాలను, అరకు, అనంతగిరితో కలిసి అరకులోయ నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. అరకు నియోజకవర్గం ఏర్పడిన తరువాత 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంజంగి కాంతమ్మపై టీడీపీ అభ్యర్థి సీవేరి సోమ గెలుపొందారు.

- 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి సీవేరి సోమకు 29,647 ఓట్లు రాగా, వైఎస్సార్‌సీపీ పార్టీ తరపున పోటీచేసిన కిడారి సర్వేశ్వరరావు 63,700 ఓట్లు సాధించి గెలిపొందారు. తరువాత ఆయన టీడీపీలో చేరారు. 2018 సెప్టెంబర్‌లోని 23న డుంబ్రిగుడ మండలం లివిటిపుట్టు గిరి గ్రామదర్శిని కార్యక్రమానికి వెళుతున్న కిడారి సర్వేశ్వరరావు, సీవేరి సోమ మావోయిస్టుల చేతిలో హత్యకు గురయ్యారు.
- 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్‌పై 33,172 ఓట్ల మెజారిటీతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి చెట్టి పాల్గుణ విజయం సాధించారు.
- ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీల నుంచి రేగం మత్స్యలింగం (వైఎస్సార్‌సీపీ), పాంగి రాజారావు (బీజేపీ) పోటీ చేస్తున్నారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మత్స్యలింగం ముందంజలో ఉన్నారు. ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మద్దతు కోరుతున్నారు. ఆయనకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

నియోజకవర్గ స్వరూపం

లోయలోని ఎత్తయిన కొండల మధ్యలోని ప్రకృతి అందాలు కలిగి ఉండడంతో అరకులోయ అని పేరు వచ్చింది. తూర్పుకనుమల్లోని అద్భుతమైన ప్రదేశంగా గుర్తింపు పొందింది. వివిధ కొండ జాతులకు చెందిన గిరిజనుల ఆయా ప్రాంతాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఆంధ్ర ఊటీగా అరకులోయ గుర్తింపు పొందిన తరువాత స్థితిగతుల్లో మార్పువచ్చింది. గిరిజనులు ఆర్థికంగా ఎదిగేందుకు ఓ అవకాశం కలిగింది.


రేగం మత్స్యలింగం (వైఎస్సార్‌సీపీ)


పాంగి రాజారావు (బీజేపీ)

- తూర్పు కనుమల్లో అరకులోయ ఉంది. ఒడిశా రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఈ నియోజకవర్గం పాడేరుకు 45 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 114 కిలోమీటర్ల దూరం ఉంది.
- అరకు–విశాఖ ప్రధాన రహదారిలో బీసుపురం సుంకరమెట్ట మధ్యలో ఉన్న గాలికొండలో బాక్సైట్ నిక్షేపాలు ఉన్నాయి. ఈ ప్రాంతం సముద్రమట్టానికి 3,800 అడుగుల ఎత్తులో ఉంది.

వైఎస్సార్‌సీపీ వైపే.. అరకు నియోజకవర్గంలో ప్రధానంగా కొండదొర, భగత, వాల్మీకి, కొటియ, పరింగకుర్జా, కోదు తెగలతోపాటు ఇతర కులాల ఉన్నాయి. వీరిలో అధికశాతం వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారు.

నియోజకవర్గ ప్రత్యేకతలు

- ఏటా శీతాకాలంలో మంచు అందాలను తిలకించేందుకు ఆంధ్రా ఊటీగా గుర్తింపు పొందిన అరకులోయ పరిసర ప్రాంతాలకు పర్యాటకులు వస్తుంటారు.
- బొర్రా పంచాయతీలో సహజసిద్ధంగా ఏర్పడిన బొర్రా గుహలు విశ్వవ్యాప్తంగా గుర్తింపు ఉంది. గోస్తనీ నదిని ఆనుకొని ఇవి ఏర్పడ్డాయి. బ్రిటీష్ భౌగోళికశాస్త్రవేత్త విలియం కింగ్ 1807లో వీటిని కనుగొన్నారు.30 వేల నుంచి 50వేల సంవత్సరాల నాటి రాతి పరికరాలు లభించాయి.
- గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టేలా నియోజకవర్గ కేంద్రమైన అరకులోయలో గిరిజన మ్యూజియాన్ని 1996లో ఏర్పాటుచేశారు. సుమారు 17 తెగలకు సంబంధించి, గిరిజన సంస్కృతిక ఆచారా సంప్రదాయాలు, పండగలు, శుభకార్యాలను ప్రతిబింబించేలా నమూనాలను ఏర్పాటుచేశారు.
- రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపు పొందిన మత్స్యగుండం పుణ్యక్షేత్రంలో భక్తులు చేపలను మత్స్యదేవతలుగా పూజిస్తారు.
- ముంచంగిపుట్టు మండలంలో డుడుమ, పెదబయలు మండలంలో తారాబు జలపాతాలు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయి.

మొత్తం ఓటర్లు	2,45,489
పురుషులు	1,19,429
స్త్రీలు	1,26,053
ఇతరులు	7

- అల్లూరి సీతారామరాజు జిల్లాలో జల విద్యుత్ కేంద్రాలకు నీరందించడంలో కీలకమైన జోలాపుట్టు జలాశయం ఇక్కడ ఆంధ్రా ఒడిశా సరిహద్దుల్లో సుమారు 238 గ్రామాల పరిధిలో 24 వేల ఎకరాల విస్తీర్ణంలో ఉంది. 2750 అడుగుల గల సామర్థ్యం గల దీనిని 1955లో నిర్మించారు. డుడుమ, బలిమెల జలాశయాలకు ఈ నీరు ప్రధాన ఆధారం.
- జోలాపుట్టు నుంచి నీటి విడుదల ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పువ్వు మాదిరిగా విరజిమ్ముతూ బయటకు రావడం దీని ప్రత్యేకత
- ఆంధ్రా ఒడిశా ఉమ్మడి నిర్వహణలో మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం ముంచంగిపుట్టు మండలంలో ఉంది. ఇక్కడ ఆరు యూనిట్ల ద్వారా 120 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. పూర్తి విదేశీ పరిజ్ఞానంతో నిర్మితమైంది.

ముచ్చట

ఔను.. వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు!



'ఏరా అప్పిగా కనపడ్డం మానేశావ్..ఎక్కడికి ఎల్లిపోనావ్‌రా..'పెందుర్తిలో చాన్నాళ్ల తర్వాత తారసపడ్డ అప్పారావుని ఆప్యాయంగా పలకరించాడు కన్నారావు.

'ఏం లేదురా కన్నిగా ఒంట్లో నలతగా ఉంటే డాట్టరు దగ్గరకెళ్లాను..ఎండలన్నాళ్లు బయట ఎక్కువ తిరగొద్దన్నాడు' అని తన బాధను చెప్పుకున్నాడు కన్నిగోడు.

'హా జాగర్తరా బాబు..ఈ ఎలచ్చన్లు అవీ ఇవీ అని అటూ ఇటూ తిరక్కు' అంటూ జాగ్రత్త చెప్పాడు అప్పిగోడు.

'అలాగేనేరా..ఇంకేటిరా అప్పిగా కబుర్లు..ఎలచ్చన్లు ఎలా ఉన్నాయిరా.. పెందుర్తిలో ఈపాలి ఎవడొత్తాడంటావ్' అని ఆరా తీశాడు కన్నిగోడు.

'ఏం ఎలచ్చన్లు రా..ఈ కుర్రోడేమో జనమందరితో తిరుగుతుండు..ఆ గాజు గుర్తోడు అడి కులపోళ్లతో తిరుగుతన్నాడు' అంటూ దీర్ఘం తీశాడు అప్పిగోడు.

'అవున్రా అప్పిగా..ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ కులాన్ని బలే రెచ్చగొడుతున్నాడ్రా..ఏ మాట కా మాట గానీ..మనోడు చొక్కాలు మార్చినంత వీజీగా జెండాలు మార్చెత్తాడ్రా' అన్నాడు కన్నిగోడు.

'ఎన్ని మార్చినా..ఎంత మంది కులపోళ్లను తిప్పుకున్నా..ఈసారీ కుర్రోడే వచ్చెత్తాడ్రా' అన్నాడు అప్పి గోడు.

'ఇంతకీ సైకిల్ గుర్తోడి పరిస్థితి ఏటో' అని ఆరా తీశాడు కన్నిగోడు..

'ఇంకేం సైకిల్‌రా..అది పెందుర్తి నుంచి మాడుగుల పోయింది..ఎన్నుపోటోడు కొట్టిన దెబ్బకి అక్కడికి పోయి ముక్కి మూలుగుతున్నాడ్రా..అని ఎద్దేవా చేశాడు అప్పిగోడు.

'ఇంతకీ సైకిలోడు..గలాసోడు కలిసారా' అని ఆరా తీశాడు కన్నిగోడు.

'మొన్నటి దాకా గ్లాసు పగల గొడతానన్న సైకిలోడు పక్కూరులో సీటు ఇవ్వగానే తోక ముడిచి గలాసోడికి చిత్తం దొరా' అని దాసోహం అయిపోయాడ్రా..అన్నాడు అప్పిగోడు

'ఇదెట్రా ఇది అంతన్నడు ఇంతన్నాడు ఆ సైకిలోడు..ఇప్పుడిదెట్రా' అని నివ్వెర పోయాడు కన్నిగోడు.

'అవున్రా బాబు..వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు..ఈ కుర్రోడిని కష్టపెట్టడానికి చూత్తాన్రా' అంటూ ఒకింత కోపాన్ని ప్రదర్శించాడు అప్పిగోడు.

'ఆడు ఈడు కలవడం ఏట్రా..సైకిలోడేమో గలాసోడిని ముఠాకోరు..దొంగోడు అన్నాడు....గలాసోడెమో బాబు–చినబాబు కలిసి దోచేసి తెల్లకార్లో ఎత్తుకుపోతున్నారు అన్నాడు' అంటూ ఇటీవలే ఇద్దరి మధ్య జరిగిన 'ప్రేమ' పూర్వ'క సంభాషణను గుర్తు చేశాడు కన్నిగోడు.

'ఏమోరా..అతడ్ని ఇతడు ఛీకొట్టాడు..ఇతన్ని అతడు దగ్గరకే చేరనివ్వలేదు..ఒక రకంగా అంటరానోళ్ల లాగా చూసుకున్నారు..అలాంటిది మొన్న ఇషాకపట్నం 'చంద్రన్న' వచ్చి సైకిలోడికి 'కానుక' ఇచ్చేసరికి' ఇలా దిగజారిపోయాడ్రా..అంటూ నిజం చెప్పాడు అప్పిగోడు.

'వార్నీ సైకిలోడు ఇంత చీప్ ఏట్రా..ఆడేదో పెద్ద పోటుగాడు అనుకున్నాం ..చివరకు గలాసు గుర్తు గుంటలతో కూడా అమ్మనా బూతులు తిట్టించుకుని.. మళ్లీ ఆడికే జై కొడతాడా' అంటూ ఆసహనం వ్యక్తం చేశాడు కన్నిగోడు.

'ఏమున్నాదిరా సీటు సిరిగిందన్నారు..అలాంటోడికి బాబోరు మళ్లీ బిస్కెట్ వేశాడు..ఇంకేం ఉందిరా తోకూపేశాడు' అన్నాడు అప్పిగోడు.

'ఏదోటి చేసుకోనిరా అప్పిగా..ఎటు చూసినా ఈ కుర్రోడి 'ఫ్యాన్' గాలి ముందు ఈలంతా ఎక్కడ నిలబడతార్రా అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయాడు కన్నిగోడు.

– పెందుర్తి

మీకు తెలుసా?

ఒక్క ఓటు.. రాజకీయ నాయకుడి జీవితాన్ని మార్చేస్తుంది. ఐదేళ్ల పాటు అధికారానికి దూరంగా పెడుతుంది. ఆ నాయకుడి ఓటమి.. పార్టీ గమనాన్నే మార్చేయవచ్చు. ఇలా.. తక్కువ ఓట్ల తేడాతో విజయం సాధించిన వారు గెలుపు గుర్రాన్నెక్కితే.. పరాజయం పాలైన వారు మరో ఛాన్స్ కోసం ఎదురు చూశారు. మరికొందరు తక్కువ ఓట్లతో ఓటమి చెందిన తర్వాత కనుమరుగయ్యారు. ఆ ముచ్చట్లేంటో ఓ సారి చూద్దాం..

- 1989లో అనకాపల్లి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెందిన కొణతాల రామకృష్ణ(2,99,109) టీడీపీకి చెందిన సమీప ప్రత్యర్థి అప్పలనరసింహ(2,99,100)పై కేవలం 9 ఓట్ల తేడాతో విజయం సాధించారు.
- 2004లో భీమిలి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు చెందిన కర్రి సీతారామరాజు టీడీపీ అభ్యర్థి అప్పల నరసింహరాజుపై 241 ఓట్లతో గెలుపొందారు.
- 2009లో అరకులోయ నియోజకవర్గంలో టీడీపీకి చెందిన శివేరి సోమ కాంగ్రెస్‌కు చెందిన వంజంగి కాంతమ్మపై 402 ఓట్ల తేడాతో విజయం సాధించారు.
- 2009లో పాడేరు నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు చెందిన పసుపులేటి బాలరాజు సీపీఐ అభ్యర్థి గొడ్డేటి దేముడుపై 587 ఓట్లతో విజయం సాధించారు.
- 2009లో పాయకరావుపేటలో కాంగ్రెస్ అభ్యర్థి గొల్ల బాబూరావు టీడీపీ అభ్యర్థి చెంగల వెంకట్రావుపై 656 ఓట్ల తేడాతో గెలుపొందారు.
- చోడవరం నియోజకవర్గ అభ్యర్థి కరణం ధర్మశ్రీ స్వల్ప ఆధిక్యంతో రెండు సార్లు ఓడిపోయారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ధర్మశ్రీ 1,385 ఓట్ల తేడాతో టీడీపీ అభ్యర్థి కె.ఎస్.ఎన్.ఎస్ రాజుపై, 2014లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ధర్మశ్రీ.. మళ్లీ అదే అభ్యర్థి చేతిలో కేవలం 612 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2019లో అదే అభ్యర్థిపై 27,637 ఓట్ల మెజార్టీతో ధర్మశ్రీ (వైఎస్సార్ సీపీ) భారీ విజయం సాధించారు.

పోస్టల్ బ్యాలెట్‌తో ఫలితం తారుమారు

పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో ఫలితాలు ఒక్కసారిగా తారుమారైన ఘటన విశాఖ దక్షిణ నియోజకవర్గంలో చోటు చేసుకుంది. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాస్, పీఆర్పీ అభ్యర్థి కోలా గురువులు మధ్య హోరాహోరీగా పోటీ సాగింది. కోలాగురువులు గెలుపు ఖాయమై సంబరాలు చేసుకుంటున్న తరుణంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వారి ఆశలపై నీళ్లు చల్లాయి.

వాటిని లెక్కించిన అనంతరం.. గురువులపై ద్రోణంరాజు 341 ఓట్లతో గెలుపొందారు. ద్రోణంరాజు శ్రీనివాస్‌కు 45,971 ఓట్లు రాగా, గురువులకు 45,630 ఓట్లు వచ్చాయి.

– సాక్షి, విశాఖపట్నం

మర్యాద రామన్నలు



ఎన్నికలొచ్చినయ్... ఓటర్లకు ఎనలేని మర్యాద తెచ్చింది. ఇన్నాళ్లూ పలకరించినా చూడని నాయకులు ఇప్పుడు ఎక్కడా లేని మర్యాద చూపిస్తున్నారు. వినమ్రతగా తమ్ముడూ, అన్నా, అక్కా అంటూ ఆప్యాయత పలకరింపులతో ముందుకు సాగుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో సంచరిస్తున్న నాయకులు ప్రజల యోగక్షేమాలను ఆరా తీస్తూ జనాలతో కలిసిపోయే ప్రయత్నం చేస్తున్నారు. ఆయా పార్టీలకు చెందిన నాయకులపై వ్యతిరేకత రాకుండా అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడూ ఇలాగే వస్తే నాయకుల మర్యాద ఇంకా పెరుగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఆ రోజుల్లో..

టక్ టక్ శబ్దం వచ్చింది.. ఎమ్మెల్యే వచ్చిండురో..!!



ఇప్పుడంటే నాలుగైదు కార్లు.. మందీ మార్బలం.. గన్‌మెన్లు.. ఓ ఎమ్మెల్యే అయినా.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నాయకుడైనా వచ్చారంటే హడావిడి అంతా ఇంతా కాదు. కొందరైతే మరింత ముందుకెళ్లి.. సైరన్ కూడా వాడేస్తున్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు పది కార్లు వెంటబెట్టుకుని వచ్చి మరీ ప్రచారం చేస్తున్నారు. కానీ.. ఒకప్పుడు ఎమ్మెల్యేగా గెలుపొందినా.. మూలాలు మరవని నాయకులూ.. గుర్రాలపై ప్రచారానికి వెళ్లిన నేతలు మన మధ్యనే తిరిగారు. నమ్మడం లేదా.! ఓ సారి ఈ స్టోరీ చదివేయండి. ఒకప్పుడు విశాఖలో పరవాడ నియోజకవర్గం ఉండేది. నియోజకవర్గాల పునర్విభజన సమయంలో పరవాడ కాస్త.. పెందుర్తి నియోజకవర్గంగా రూపాంతరం చెందింది. 1955లో మిందికి చెందిన ఈటి నాగయ్య నాయుడు పరవాడ నియోజకవర్గం నుంచి కృషి కార్ లోక్ పార్టీ (కేఎల్‌పీ) తరపున పోటీ చేశారు. అప్పట్లో సీపీఎంకు చెందిన ఎం. వీరభద్రంపై 12,437 భారీ ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

నాగయ్యనాయుడుకు బీహెచ్‌పీవీ (ప్రస్తుతం బీహెచ్‌ఈఎల్) ప్రాంతంలో 50 ఎకరాల మామిడి, కొబ్బరితోటలు ఉండేవి. ఆ ప్రాంతానికి మోతుబరిగా ఉండేవారు నాగయ్యనాయుడు. ఈ తోటల్లో రెండు గుర్రాలను కూడా పెంచుకునేవారు. ఈ గుర్రాలమీదే పరవాడ నియోజకవర్గంలో తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత కూడా.. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లాలన్నా.. అవే గుర్రాలపై వెళ్లేవారు. గుర్రం డెక్కల నుంచి టక్.. టక్ మని శబ్దం వినిపిస్తే చాలు.. ఎమ్మెల్యే వస్తున్నారని.. ఆ ప్రాంత ప్రజలంతా ఇళ్ల నుంచి బయటకు వచ్చేవాళ్లంట.